ఇతిహాస పరిశోధకమాల—36.

# శ్రీ కృష్ణదేవరాయల

## చరిత్రలోని క్రొత్త విశేషాలు

ఆంధ్రప్రదేశ ప్రభుత్వమువారిచే ది 17—12—1966 వ తేదీన
గుంటూరులో సన్మానము పొందిన రచయిత

954.02
LAK

రిత్రక శిరోమణి
( క్ష్మీనారాయణ, బి. ఏ., (సి. టి. సి.)

CI

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

New Light on the Life of

# SRI KRISHNA DEVARAYA

For favour of review in
'Andhra Jyothi'
daily
14 9/88

*By*

The historian who was felicitated by the Andhra Pradesh Government on 17—12—1966, in Guntur.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10043

V.R.I. MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. I.
Acc. No.
10,043

"Charithraka Siromani"

Sri Kodali Lakshminarayana, B. A; (C.T.C.)

First Editi[redacted]68-9-12. Price Rs.

1000 Copies
Rights Reserved

954.02
LAK

"A nation, which forgets its past, loses its roots."

*Pandit Nehru.*

LIBRARY
Acc. No.

*Printed by*
The Guntur Dt.
Co-operative Printing Works Ltd.,
TENALI.

AOUA102B118

# శ్రీకృష్ణదేవరాయల పూర్వ దిగ్విజయ యాత్రలు

ఉద్దండ శౌర్యప్రచండుడగు రాయలు, రాయచూరు, కందుకూరు, ఉదయగిరి, కొండవీడు, అద్దంకి, వినుకొండ, నాగార్జునకొండ, తంగేడు, కేతవరము, కొండపల్లి, బిలంకొండ, అనంతగిరి, ఉంద్రకొండ, ఉర్లకొండ, అరువపల్లి, జల్లిపల్లి, కందికొండ, నల్లగొండ, రాజుకొండ, దేవరకొండ, కంభముమెట్టు, కనకగిరి, శంకరగిరి, మున్నగు వానిని జయించి, తర్వాత జమ్మిలోయలో ప్రవేశించి, సింహాద్రి, పొట్టునూరు, కటకములను జయించి, 'పొట్టునూరు' వద్ద జయస్తంభాలు నాటించెను. 'కుమార ధూర్జటి' జయస్తంభమును గూర్చి యిట్లు వ్రాసెను.

తే॥ అపుడు త్రైలోక్య సామ్రాజ్యమబ్బినట్లు
సకల చతురంగ సేనతో సంతసిలుచు
గృష్ణరాయ క్షితీంద్రుడు కీర్తివెలయ
సరగ నచ్చట నొక జయస్తంభ మునిచె.

పైన చెప్పబడిన అనేక దుర్గములు 'వీరభద్రగజపతి' పాలనలో నుండెను. మధ్యలో 'అమరావతి, విజయవాడ, శ్రీకాకుళముల'లో నాగి అచటి స్వాముల దర్శించెను. ఈయనతోబాటు 'చిన్నాదేవి, తిరుమలదేవి' అను భార్యలు కూడ ఉండిరి. 'రాయచూరు' కోటపై యుద్ధమున కేగునపుడు ఏడు లక్షల కాల్బలముతో నేగెనని 'పోర్చుగీసు' చరిత్రకారుడు

'న్యూనిజ్' కందహారగాంచి, ఆ యుద్ధమును వర్ణించెను. 'రాయలు' చూచిన దేవస్థలములను కుమార ధూర్జటి యిట్లు వర్ణించెను.

సీ॥ శ్రీశైల కాళహస్తి చిదంబరాదిక
రమణీయ శైవస్థలములు జూచి
శ్రీరంగ కాంచి కాశేషాచల ప్రము
ఖములైన విష్ణుస్థలములఁజూచి
అర్ణవఘనతామ్రపర్ణికవేరను
తాముఖ్య పుణ్యతీర్థములు జూచి
చోళ కేరళ పాండ్య సురుచిరనిజభుజా
శ్రయదేశజాగ్రహారములు జూచి

తే॥ విలసితోత్సవములు చాల వెలయఁజేసి
విజయపురి గోల్కొండవా ర్వాటుగుపడఁగ
విజయనగరంబు చేర దిగ్విజయలీల
ప్రజలు వర్ణింప శ్రీకృష్ణరాయ నృపతి.

ఈయన జయించిన దుర్గముల పేర్లలో నెచట 'ఆరంట్లకోట' పేరు కాన్పించదు. ఒక చాటువులో 'పెద్దన' ఆరంట్లకోటపేరు పేర్కొన్న సందర్భము తెలియుచున్నది. రాయల మరణానంతరము గజపతి విజయనగరముపై దండెత్తి రాగా, పెద్దన గజపతి దగ్గరకుపోయి యిట్లనెను.

* సీ॥ రాయరాహుత గండ రాచయేనుగువచ్చి
యారట్లకోటఁ గోరాడునాడు
పమ్మెట నరపాల సార్వభౌముఁడు కంచు
తలుపులఁ గరుల డీకొలుపునాడు

* ఈ చాటువునుబట్టి రాయల రాచయేనుగు గజపతి యధీనములో నున్న 'అరంట్లకోట' కేగినట్లు స్పష్టపడుచున్నది.

సెలగోలు సింహంబు చేరి ధిక్కృతిఁ జేసి
సింహాద్రి జయశిలఁ జేర్చినాడు
ఘనతర నిర్ఝర గండపెండెరమిచ్చి
కూఁతు రాయుల కొనగూర్చినాడు
తే॥ నాఁడ తెలుంగవో? చచ్చితో? యుర్వి లేవో?
చేరజాలక తలచెడి జీర్ణమైతో?
కనడరాజ్యంబు సొచ్చితే గజపతీంద్ర?
తెరచి నిలు తక్క సొచ్చిన తెలుగుఁదోప.

# కృష్ణదేవరాయల ఆరంట్లకోట యుద్ధము

## 1. స్థలనిర్దేశము

రాయలు క్రీ. శ. 1513–16 మధ్యలో గోదావరినదిని దాటి అనేక కోటలను స్వాధీనపరచుకొని సింహాచలము, పొట్నూరుమీదుగాపోయి కటకమును జయించెను. ఈమధ్యలో ఆరంట్లకోటను స్వాధీనపరచుకొనెను. ఈ కోటనుగూర్చిన వృత్తాంతము ప్రాచ్య, పాశ్చాత్య చరిత్రకారులు సంపూర్ణముగా వదలివేసిరి. ఈ క్రింది చాటువునుబట్టి, అల్లసానిపెద్దన పద్యములబట్టి పై వృత్తాంతము స్పష్టపడుచున్నది. మెకంజీకైఫీయతులలోగూడ నీవృత్తాంతముగలదు. అసలీ "ఆరంట్లకోట" ఎచట ఉన్నదో ఎవరికి తెలియదు. ప్రస్తుత మీకోట శిథిలమై శిథిలావశేషములు కూడ లేకుండ ఉన్నది. 'ఆరంట్లకోట' యను గ్రామము ప్రస్తుతము తునికి దగ్గరగా, రెండు మైళ్ళ దూరములో తాండవీనదికి ఉత్తరమువైపున యలమంచిలి

తాలూకాలో నున్నది. ఈ గ్రామమునకు పడమరవైపున 'ఆరంట్లకోట' శిథిలమై పేరులేకుండా యున్నది.

గొలిగొండతాలూకాలో 'కోటఉరట్ల'యను గ్రామము గలదు. ఇది విశాఖపట్టణము జిల్లాలో నర్సీపట్టణమునకు ఈశాన్యదిశను తొమ్మిదిమైళ్ళ దూరమున నున్నది. ఇచటి 'అనకాపల్లి, ఉరట్ల, సత్యావరము' మున్నగు ప్రదేశములు 'విజయనగరము' జమీందారీలో నున్నవి. క్రీ. శ. 1802 లో 'విజయనగరమురాజా' దీనినిగొని, తిరిగి క్రీ.శ. 1810 లో 'సాగి రామచంద్రరాజు' అను క్షత్రియుని కమ్మెను. ఈ రాజు తిరిగి ప్రభుత్వమునకు బాకీపడి, ఋణముల దీర్చజాలక క్రీ. శ. 1832 లో విక్రయించుటచేత కుంపినీప్రభుత్వ స్వాధీనములోనికి వచ్చెను. *చింతభొట్ల రామారాయణంగారు, వెలమవారు, ఈ 'కోటఉరట్ల' జమీందార్లు; క్రీ. శ. 1802 వరకు రికార్డులలో వీరిపేర్లు ఉన్నవి. ఈ కోటకూడ శిథిలమైయున్నది. మట్టిగోడలు కూడ పడిపోయి ఈ ప్రాంతమును దున్నుచున్నారు. ఇచట సంతబయలు, బావికూడ ఉన్నవి. జమీందార్ల మేడలుకూడ శిథిలమైయున్నవి. దీనినిగూర్చి విశాఖజిల్లా మాన్యుయల్ లో నున్నది. కాని 'ఆరంట్లకోటను' గూర్చి లేదు. 'మన్యపుఉరట్ల' యను మరియొకగ్రామము 'తాండవీనది' ఒడ్డున 'నండూరు' వద్ద మూడుమైళ్ళలోనున్నది. పరిశోధనాదృష్టితో ఈ ప్రాంత మంతా పర్యటించినాను.

కృష్ణరాయలు జయించిన 'ఆరంట్లకోట' మొదటిదే కాని రెండు మూడు కావనుట స్పష్టము. ఆరంట్లకోటలో గజ

---

* W. Francis-Vizagpatam District Manual P. 245

బలముతో యుద్ధము జరిగెనని చాటువులు దెల్పుచున్నవి. ఉభయులకు గజబలము గలదు.

సీ. రాయరాహుతగండ రాచ ఏనుగు వచ్చి
యారట్లకోన గోరాడునాడు
సంపెట నరపాల సార్వభౌముడు వచ్చి
సింహాద్రి జయశిల చేర్చునాడు.

.... .... .... ....

రాయల రాచ ఏనుగు 'ఆరట్లకోన' గోరాడెనని, పై పద్యములో నున్నది. మనుచరిత్రలో రాయల దండయాత్రల నుదాహరించుచు 'కోన' పేరుదాహరించెను. ఈ 'కోన' ఆరట్ల కోనయే కావలయును.

* సీ॥ తొలుదొల్త నుదయాద్రి శిలఁ దాకి తీండ్రించు
నలిలోహన వెచ్చనయి జనించె
మఱికొండవీడెక్కి మార్కొని నరిదైన
యలఘ సహాపాత్రునంటి రాఁజె
నట సాఁగి జమ్మిలోయఁబడి వేగ దహించెఁ
గోన బిట్టేర్చెఁ గొట్టానఁదగిలె
గనకగిరి స్ఫూర్తిఁ గరఁచె గౌతమిఁ గ్రాఁచెఁ
దవుల నాపొట్నూరరవులు కొనియె
మాడెములం ప్రేల్చె నొడ్డాది మసి యొనర్చె
గటకటపురిఁగాంచె గజరాజగలఁగి పఱచి
దోఁక చిచ్చన వేర యుద్ధరతిఁ గృష్ణ
రాయ బాహు ప్రతాప జాగ్రన్మహాగ్ని.


క్రీ. శ. 1512–13 లో రాయలు 'ఉదయగిరిని' జయించెను. ఇదియే కళింగ దండయాత్రకు ఆరంభము. క్రీ.శ. 1515

---

* అలసాని పెద్దన-మనుచరిత్ర.

జూను 23 న 'కొండవీటిని జయించి' కోటను రక్షించు 'జన్నావుల కేశవపాత్రుని,' ప్రతాపరుద్రగజపతి కుమారుడు, యువరాజగు 'వీరభద్రపాత్రుని' ఖైదీలుగా బట్టుకొనెను. కోనయనగా అడవి లేక చిట్టడవి యని యర్థము. రాయలతోక చిచ్చువలన ఈ చిట్టడవి దగ్ధముచేయబడెను. బహుశ, 'తుని' ఆరంట్లకోట మధ్యభాగము చిట్టడవిగా క్రీ. శ. 1516 ప్రాంతమున నుండియుండవచ్చును. దీనిని దహించి 'ఆరుట్లకోనను' జయించెను. ఈ కొట్టము లేక 'కొట్యాము' దండుబాటలోని ఒక గ్రామము కావచ్చును. వేంగిదేశములోని 'జమ్మిలోయ, కోనసీమ, కొరాము' మొదలగు మన్యసీమల జయించెనని, లక్ష్మణరావుగారు వ్రాసిరి. ఈ యూహ సరికాదు. ఇవి కృష్ణా గోదావరి మధ్యప్రాంతములని కూడ వ్రాసెను. కాని అది సరికాదు. ఈదటము గ్రామమునుండి దండుబాట రెండు పాయలుగా చీలియున్నది. ఒక మార్గము తూర్పువైపున సముద్రము వెంబడి పోవు మార్గము. రెండవ మార్గము ఉత్తరముగా బోవు మార్గము. ఇది 'కొట్యము' చేర్చును. 'తుని' సైనిక కేంద్రముగా నుండెను. పిఠాపురమునుండి తునివరకు (కోనవరకు) దండుబాట గలదు. కృష్ణరాయలకాలమున ఆరంట్లకోట ప్రభువు ప్రతాపరుద్ర గజపతి సామంతుడు. దీనిని బాహుబలీంద్రులు నిర్మించిరని ఇచటివారు చెప్పుదురు. వీరే కళింగరాజులు. ప్రాచీన కాలములో ఈ ప్రాంతమును 'దొడ్డిగల్లు సీమ' అనెడివారట. అసలు 'యలమంచిలి' తాలూకా ప్రాంతమునకు దేవరాష్ట్రమని పేరు గలదు. ఈ బాహుబలేంద్రుల రాజధాని 'పొట్నూరు.'

ఆరంట్లకోట చుట్టు 18 బురుజు లుండెడివి. కోట మూడుమైళ్ళ పొడవు, మూడుమైళ్ళ వెడల్పు గల్గి యుండెడిది. బయట సైన్యములు 'పాలెము' వద్ద ఉండెడివి. కోటకు దక్షిణపు వైపున నిదానము (కొలను) ఉన్నది. ఏనుగులు తిరుగుటకు త్రాగుటకు దానినిండ నీళ్లు ఉండేవి. దీనిలోనుండి నీరు బయటకు 'తుండి' నదిలోనికి పోవుటకు ఒక తూము గలదు. దీనిని గజపతి సైనికాధికా ర్లేర్పాటు చేసికొనిరి. నిదానములోనికి నీళ్ళు వచ్చుటకు తుండీనది నుండి వేరుగా కాల్వ గలదు. ఈ ప్రకారము కోటప్రక్కనున్న 'నిదానము' లోనికి నీరు వచ్చుటకు అవసరము లేనపుడు నీరు బయటకు పోవుటకు ఏర్పాట్లు గలవు. దుర్భేద్యమైన ఈ కోట అరణ్యా మధ్యమున 'తుండీనది' ప్రక్కన గలదు. దీని రహస్యమును దెలిసికొనుటకు ఊకను రాయల సైనికులు వదలిరని, అది నిదానములోని తూముగుండ (ఊకమదుము) బయటకు వచ్చె నని, అందుచేత నిదానములోని నీరును బయటకు బెట్టి గజ బలముతో రాయల సైనికులు డీకొనిరని, కోట స్వాధీనమైన దని, అనుశ్రుతముగా విశ్వాసనీయమగు వార్తల వలన, మెకంజీ కైఫీయతుల వలన దెలియుచున్నది. దీనిని జలదుర్గమని చెప్పవచ్చును. ఇది గిరిదుర్గము కాదు; స్థల దుర్గము కాదు. ఆరంట్లకోటకు ఉత్తరమున కోటలోవ, దక్షిణమున పెంట కోట, తూర్పున ఆవకొండ, పడమర 'లోవకొత్తూరు' గలవని మొత్తము కోట, ఊరు కలసి ఆరు మైళ్ళ పొడవు, ఆరు మైళ్ళ వెడల్పు గలదని యిచటివారు చెప్పినారు. కోట మాత్రము ఒక చదరపు మైలు వైశాల్యములో గలదని నేను గ్రహించితిని.




తుండేరు ఉత్తరమున బొడ్డులోతుండుట చేత 'బొడ్డేరు' అను పేరు గలదు. దీనిని 'తుండి' యని 'తాండవనది' యని చెప్పుదురు. నిదానమునకు దక్షిణమున 'ఆవకాల్వ' గలదు. ఇచట 'తూము' జాడలు కాన్పించును. ఈ ఆవకాల్వ తూర్పుగాపోయి 'మంగవరము' ఆవలో గలియును. మంగవరమువద్ద పెద్ద ఆవ కాన్పించును. ఈ కోటకు తూర్పున 'మంద బయలు' గలదు. కోట రహస్యముల దెలిసికొన్న తర్వాత రాయల సైనికులు 5 మైళ్ళ దూరమున నున్న

దండు బాటను పోయి తూర్పునుండి 5 మైళ్ళు నడచి కోటను గజబలముతో డీకొని యుండవలెనని తోచుచున్నది. ఉత్తరమున పడమట కనుమ లుండుట చేతను, దక్షిణమున 'తుండేరు' ఉండుట చేతను సైన్యములు, గజబలము వచ్చుటకు వీలులేదు. కోటకు చుట్టును 20 అడుగుల లోతున అగడ్తలు గలవు. ఈనాడవియన్ని నిదానముతో సహా పూడిపోయి ఉన్నవి. ఈనాడుకూడ పాటిమన్ను, అందందు రాయి కాన్పించును. రాజులు శైవులగుట చేత అందందు లింగములు కాన్పించును. దగ్గరలో 'లింగాలపాడు తోట' గలదు. మేడల మిద్దెల జాడలు కాన్పించవు. 'ఓరుగంటాలమ్మ' అను దేవతావిగ్రహము కాన్పించును. ఇచట ప్రస్తుతము దేవాలయము లేమి కాన్పించవు. విఘ్నేశ్వరుని విగ్రహము లభ్యమైనది.

కృష్ణరాయలకు 1700 ఏనుగులు, 36000 గుఱ్ఱములు, నిల్వగా 8½ లక్షల గుఱ్ఱములు, 3 లక్షల కాల్బలము గలదని రాయవాచకము 7 వ పుటలో ఉన్నది. రాయచూరుకోటను జయించుటకు, ఈ గొప్ప సైన్యమును పెమ్మసాని రామలింగమనాయని ఆధిపత్యముక్రింద నుంచెనని రాయవాచకము తెల్పును. ("Ie he was in immediate command of it, though acting under the direction of the king.") ఇంకను మరియొకచోట '120 ఘట్టములు ఏనుగులున్నూ, 60 వేల గుఱ్ఱాలున్నూ, 5 లక్షల పాయదళమున్నూ పొట్లముగా నడిచిరి' అని ఉన్నది. ఇందులో నెంత సైన్య బలమును దీసికొని కళింగదండయాత్రకు రాయలు పోయెనో సరిగా తెలియదు. 'వెలుపుకొండ, జల్లిపల్లి, అనంతగిరి,

కంభంమెట్టు, ఉదయగిరి, కొండవీడు, బెల్లంకొండ, నాగార్జున కొండ, మున్నగు ప్రదేశముల జయించుచు, రాయలు 'ఆరంట్లకోట' కేగెను.

ఇంకను రాయల ఖజానానిండ ద్రవ్యము గలదని రాయవాచకమునుబట్టి తెలిసికొనవచ్చును. విద్యారణ్య స్వామి అప్పగించినది 99 కోట్ల 56 లక్షలు, ద్రవ్యంగాక భూషణములు 4 కోట్లు, నవరత్నములు 6 కోట్లున్ను ఉన్నవి. ఇంకను 19 కోట్ల 56 లక్షలు, 10 కోట్ల 84 లక్షలు కర్ణాటక రాజ్యములోని సామంతులనుండి రాయలకు ద్రవ్యమువచ్చు చుండెనని తెలియుచున్నది. ఇంత ద్రవ్యముతో రాయలు ఎంత సైన్యమునైన పోషించగల సమర్థత ఉండెను. కత్తి పోటుకు, కలముపోటుకు పేర్గాంచిన మహాప్రభువు కృష్ణదేవ రాయలు. నగరు శోధనకు విచ్చేసి సకల కార్యములున్ను తెలుసుక – దంతధావన, ముఖమజ్జన, నామతీర్థపు కొలువు చేసుకొని,-తలారి జంగమయ్యను పిల్చి, రాత్రి పట్టణపువార్త లడుగును. చంద్రయ్యవచ్చి 'సంజయనీతి, విదురనీతి, చాణుక్య నీతి, భర్తృహరి నీతిశతకము' మొదలైన నీతి చదువుట, రాయలు వినుట జరుగుతూ ఉండేది. ఆధ్యాత్మిక, శారీరక, మానసిక, సారస్వత సంస్కృతి (All round development) గల మహాప్రభువులలో రాయ లొకడని చెప్ప వచ్చును.

ఆరంట్లకోటను రాయలు స్వాధీనపరచుకొని, మరల తుండి ('సైనికస్థావరము') చేరి దండుబాటను, కోట నండూరు, నరిసీ పట్టణము, రోలుగుంట, క్రొత్తకోట, శృంగా

రవుకోట, వడ్డాది, మాడుగుల, చోడవరము మీదుగా సింహాచలము, పొట్నూరు మీదుగా గటకముజేరి ఆ రాజును జయించెను. ప్రతాపరుద్ర గజపతి, రాయల శౌర్యమునకు దాళలేక సంధి చేసికొని, కృష్ణానదికి ఉత్తరముననున్న భాగముల దాను తీసికొని, తన కుమార్తె 'జగన్మోహిని' అను నామె నిచ్చి వివాహ మొనర్చెను. రాయలకు 12 మంది భార్యలు గలరని, అందు తిరుమలదేవి, చిన్నాదేవి ముఖ్యులని చరిత్ర తెల్పును. ఇందులో నొకరికి (రాయవాచకము P 22 Paes says that Krishna Raya had 12 lawful wives·) 'తుక్కాదేవి' యను పేరు గలదు.

పై ఆరంట్లకోట యుద్ధములో ముఖ్యపాత్ర వహించిన వారు 'సూర్యదేవర ముసలినీడు' అను పులివర్తిసీమ ప్రభువు. ఈ ఆరంట్లకోట యుద్ధమును గూర్చిన ప్రశంస ఏ శాసనములోను గాన్పించదు. విశాఖజిల్లా మాన్యుయలులోగూడ 'కోట ఉరట్ల' వృత్తాంతము గలదుకాని ఆరంట్లకోట వృత్తాంతము కాన్పించదు. కోట జాడలేమి కాన్పించకపోవుటచేత రచయితలు దీనిని పూర్తిగా విస్మరించిరి. ఆ జిల్లా మాన్యుయలులో ఈనాడైనను దీనినిగూర్చి వ్రాసెదరని నమ్ముచున్నాను. ఇచటి పదములు 'పుంత, ఆవ, కోన, ఊకమదుము, నిదానము, వర్రాకులు, ఆబరి ఆకులు' ఇత్యాది పదము లీ ఆరంట్లకోట గ్రామవాసులు వాడిరి. చివరి రెండు పదముల అర్థము తెలియ లేదు. ఈ ఆరంట్లకోట యుద్ధములో, తూర్పుగా· మంద బయలుకు వచ్చి, రాయల సైనికులు నిదానము, అగర్తల లోని నీటిని తుండీ నదిలోనికి బోగొట్టి, బురుజులవద్ద గజ

బలముతో గజబలమును ఢీకొని, విల్లనమ్ములు, గండ్రగొడ్డళ్లు, నాళములు, అగ్ని గోళములు, శతఘ్నులు, వాడిరని కోట గోడలు మట్టముచేసిరని తెలియుచున్నది; కాని సప్రమాణముగ తెలిసికొనుటకు 'మెకంజీ' కైఫీయతులుగాక యితరాధారములు లభ్యముకాలేదు. సూర్యదేవర ముసలయ నాయకుని చాటువులలో నిట్లున్నది.

సీ॥ గండరగండ నీఘనతురంగము నెక్కి
ఆరట్లకోట పోరాడునాడు

.... .... .... ...

గీ॥ "తిమ్మభూపాల సత్పుత్రధీ పవిత్ర

.... .... .... ....

నయగుణోపేంద్ర। ముసలయ నాయకేంద్ర"

ఈయుద్ధము క్రీ. శ. 1516–1517 ప్రాంతమున జరుగుటచేత పులివర్తి సీమపాలకుడగు సూర్యదేవర ముసలయనాయకుడు ఈయుద్ధములో జయముగాంచి రాయలవలన 'విశాఖ పట్టణ తలగుండుగండర' అని పేర్గాంచెను. ఈ వంశీకులలో సౌభాగ్యభాగ్యంబులలో, దానములో, సత్కీర్తి లక్ష్మినార్జించుటలో బేర్గాంచినవారు చ్రేబోలువాసి, హైస్కూలు స్థాపకులు 'సూర్యదేవర నరసయ్యగారు' చరిత్ర కెక్కినవ్యక్తి. ప్రస్తుతము కళాశాల నిర్మాణములో నిమగ్నులై యున్నారు.

## 2. మెకంజీ వ్రాతలలో 'ఆరంట్లకోట' వృత్తాంతము

(L. R. Vol. 3. P. 347-355 కైఫీయతు)

యాదవులు కొందరు యలమంచిలో ప్రవేశించిరని, గొల్ల రామన్నయను వానికి పెదదొడ్డ, చినదొడ్డ యని యిరువురు కుమారులు గలరని, వారు యలమంచిలికి తూర్పు ఈశాన్య మూలలందు ఇండ్లు గట్టుకొని గ్రామము వేసికొనిరని అన్న దమ్ములకు విరోధము వచ్చి తమ్ముడు వేరు గ్రామము కట్టుకొనెనని, గ్రామమునకు తూర్పున మూడు క్రోసుల దూరమున గొల్లలు ఆరంట్లతోట వేసిరని, అచటి ప్రజలకు కి రా తు లు, కొండప్రాంతీయులు, కోయవాండ్ర వలన ఉపద్రవము కలగకుండా, గ్రామమునకు ఉత్తరభాగమందు మట్టికోటను తాండవనది ఒడ్డున గట్టించి, ఆ కోటలో గజపతివారు తమతట్టున నుంచి పాత్రుని సామంతులను కొందరు మన్నెవారిని ఠాణావుంచినారని, ఇది కపిలేశ్వర గజపతి పాలనలో నుండెనని మెకంజీకైఫీయతు తెల్పును. ఇంకను కైఫీయతు యిట్లు తెల్పును. "ఆకోటకు దక్షిణపు వైపున దరవాజా ఎత్తించి, కోటకు ఉత్తరపు భాగము నందున ఒక చెరువు త్రవ్వించి కోటలోనుంచి చెరువులోనికి వచ్చేటందుకు ఒక వాకిలిదిడ్డి ఎత్తించినారు. కోటలోను గోపాలస్వామి దేవాలయము ఒకటుంచి, విఘ్నేశ్వరుని ఆలయం ఒకటుంచి, రాజేశ్వరుడు అనే ఈశ్వరుని ఆలయము ఒకటుంచి ఈమూడు దేవాలయములున్ను కట్టించినారు.

ఆకోటలో కావలి ఉండేవారు కోటకు ఉత్తరము భాగాన ఉండి దిడ్డివాకిలిగుండా పోయి చెరువులో ఉదకం చేర్చుకొనేవారు. కోటలో ఉన్న దేవాలయములోను

ఉత్సవ విగ్రహాలు సువర్ణ విగ్రహాలు ఉండేవి. ఇటు తరువాత కృష్ణరాయలు అనే నరపతి సింహాసనస్థుడు అయినరాజు పశ్చిమ రాజ్యంనుంచి సైన్యములతో కూడా వచ్చి తూర్పు కటకము తట్టుకు పోతూ ఉన్న సమయమందు 'ఆరంట్ల కోట' ముట్టడికి ?గి పోట్లాడిన కాలమందు ఆకోటలోని దేవాలయములోని సువర్ణపు విగ్రహములు కోటలో మంచినీళ్ళ బావిలో పడవేసినారని చెపుతున్నారు. కాని యిప్పుడు ఆ బావి ఉండే స్థలము ఆనవాలు గుర్తే కనబడదు. కోటమీద కృష్ణరాయలవారు రెండురోజులు మధ్యాహ్నము పోట్లాడి మూడోరోజున సూర్యాస్తమయానకు కోట పుచ్చుకొని ఆ కోటలోవున్న హతశేషులైన మన్నె వారిని, పాత్రుసామంతులను పట్టుకొని వడ్డాదికి లేచిపోయినారు. పైన వ్రాసిన ఆరంట్ల కోట గ్రామము కృష్ణరాయలవారు పోట్లాడి కోట ఖాళీచేసి పోయినతరువాత గజపతివారి తాణాకావ—రిగి ఆరంట్లకోట స్థలమునందు వుంచము లేకపోయినందున దినే దినే పోగా మిగిలిన కోటగోడలు యావత్తు పాడయి వుండగాను ... తరువాత కాకర్లపూడి రాయనింగారు...ఈ గ్రామము రూపు దీయించినారు ... అటు తరువాత పూసపాటివారి అధీనము అయినది."

'కాకర్లపూడి వేణుగోపాలరావు పాయకరాణా' హైద్రాబాదు నవాబు సామంతుడు. ఈయన ఆస్థానములోని 'రేకపల్లి సోమనాధుడు' రుక్మావతీ పరిణయము అను గ్రంథము నులిఖించెను. ఈ సంస్థానమునకు రాజధాని సత్యవరము. దీనిలోగూడ కోట గలదు. దీనిని కాకర్లమూడి జమీందార్లు నిర్మించు

కొనిరి. 'మేలుపాక' మున్నగు చోట్లగూడ 'పాయక రాణా'కు కోటలు గలవు. ఈ పాయకరాణా పేరుతో, తుని దగ్గ 'పాయకరావు పేట' నిర్మించబడినది. ఆరంట్లకోట శిథిలమైన తర్వాత, ఈ ప్రాంతమంతయు కాకర్లమూడివారి క్రిందికి వచ్చినది. ప్రస్తుతము 'ఆరంట్లకోట' యను గ్రామము కోటకు తూర్పుగా వేముల వాసులు, తెలగాలు, కూర్మయ్య రామయ్య అను సోదరులు నూత్న గ్రామమునకు శంకుస్థాపన చేసిరి. ఈ ప్రకారము విస్మృతమైన ఆరంట్లకోట వృత్తాంతమును ఆప్రాంతమంతయు బర్యటించి వ్రాయగల్గితిని. ఈ పర్యటనలో 'మంగవరము' వాస్తవ్యులు సుంకరన కృష్ణమూర్తిగారు నావెంట ఆరంట్లకోటలోను, దొడ్డిభట్ల వెంకట ఉక్కామా చారిగారు కోటఉరట్లలోను, మన్యపు ఉరట్లలో కొండ జాతులవారు వెంటనుండిరి.

## రాయల సారస్వత సంస్కృతి

తే. సరస సాహిత్య రచన విస్ఫురణమెనయ
సారమధురోక్తి మాదయగారి మల్ల
నార్యుఁడల యల్లసాని పెద్దార్యవరుడు
ముక్కుతిమ్మన పెంద్రలైన ముఖ్యకవులు.

అని కుమార ధూర్జటి వ్రాయుటచేత, కొండవీటిపుర వాసి, రాజశేఖర చరిత్ర కర్తయగు మాదయగారి మల్లన, మనుచరిత్రకర్త అల్లసానిపెద్దన్న, 'ముక్కుతిమ్మన' అని పేర్గాంచిన, పారిజాతాపహరణము రచించిన నందితిమ్మన ఈయన ఆస్థానకవులనుట నిర్వివాదాంశము. ఈయన ఆస్థాన

మున అష్టదిగ్గజములు గలరని జనశ్రుతిగలదు. మిగతావారు అయ్యలరాజు రామభద్రుడు, ధూర్జటి అనువారు. రామభద్రుడు కృష్ణరాయల కోర్కెననుసరించి 'సకల కథాసార' మను గ్రంథము రచించెను. 'రామాభ్యుదయమును' కృష్ణరాయల అల్లుడగు 'రామరాజు' అల్లుడగు 'గొబ్బూరు నరసరాజు' కంకితమిచ్చెను. 'ధూర్జటి' కాళహస్తివాసి. 'కాళహస్తి మాహాత్మ్యము' అను గ్రంథము రచించెను. ఈ అయిదుగురు రాయల ఆస్థానములోని ఆంధ్రకవులు. మిగత ముగ్గురు 'పింగళి సూరన్న, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణుడు' అని ఈ ఎనిమిదిమందినే అష్టదిగ్గజములని పిల్తురని పండితులు వ్రాయుచున్నారు; కాని చివరి ముగ్గురు రాయల ఆస్థానములోనివారు కారనుట స్పష్టము. పింగళ సూరన్న జన్మభూమి కృష్ణాజిల్లాలోని 'పింగళి'. రాఘవ పాండవీయము, కళాపూర్ణోదయము, ప్రభావతీ ప్రద్యుమ్నము అను కావ్యముల రచించెను. ఈయన క్రీ. శ. 1570 ప్రాంతపువాడని చెప్పవచ్చును. ఈయనకు రాయలతోగల సంబంధము నిరూపించుట కొక్క చారిత్రక ప్రమాణముకూడ లభ్యముకాలేదు. తిక్కన సోమయాజితో దుల్యుడగు ఈ కవి రాయలకాలములో నున్నచో, ఈయన కెన్ని అగ్రహారములు లభ్యమైయుండెడివో! తెనాలిరామకృష్ణుడు—సత్తెనపల్లి తాలూకాలోని 'గార్లపాడు' ఈయన జన్మభూమి. ఎర్రం పేరయ్యగారి జన్మభూమి కొమిరిపూడికి రెండుమైళ్ళదూరములో నున్నది. ఈయన యింటిపేరు గార్లపాడని, ఈశ్వరప్రెగడవారని చెప్పుదురు. పుట్టిన కొన్ని దినంబులకు జననీజనకులు చనిపోవుటచేత, ఈయన మేన

మామ స్వగ్రామమగు తెనాలికి దీసికొనిపోయి, అటనున్న 'రామలింగస్వామి పేరు'తో నామకరణము చేసెను. తెనాలిలోనే సంస్కృతాంధ్ర భాషల నేర్చి అత్యల్పకాలములోనే కవియై విఖ్యాతిగాంచెను. రాయల ఆస్థానములో నున్నట్లు చారిత్రకాధారములు లభ్యముకాలేదు. పాండురంగ మాహాత్మ్యములోని ఈ పద్యమువలన 'విదూరివేదాద్రి' తెనాల్యగ్రహారమిచ్చినట్లు తేలుచున్నది.

తే॥ ఆంధ్రభూమీశుచాగ్రహారాఢ్యమైన
శ్రీ తెనాల్యగ్రహార నిక్షేత్ర వప్ర
శాఖికా కోకిలమవీవు, సరసకవివి
రమ్యగుణ కృష్ణరామయరావు కృష్ణ!

కృష్ణరాయల పేరుగాని, ఆయన సత్కారములుగాని ఈయన కావ్యములలో నెచటను గాన్పించవు. శ్రీ కందుకూరి వీరేశలింగము కూడ ఈయన కృష్ణరాయల కాలమున లేడని వ్రాసిరి. నాకు నట్టి అభిప్రాయము గల్గినది.

రామరాజభూషణుడు — క్రీ. శ. 1530 లో కృష్ణరాయలు చనిపోయిన తర్వాత బలహీనుడైన 'అచ్యుత దేవరాయలు' పాలనకు వచ్చెను. ఈయన కాలములోనే రాయచూరు మున్నగు దుర్గములు ముస్లిముల స్వాధీనమాయెను. క్రీ.శ. 1542 లో నీయన మరణించిన తర్వాత, చట్టబద్ధముగా రావలసిన సదాశివరాయలను ఖైదులోనుంచి రామరాయలు తిరుమలరాయలు వేంకటాద్రి పాలనకువచ్చి, సదాశివుని పేరుతో బాలించసాగిరని 'స్యూయల్' వ్రాసెను. క్రీ.శ. 1565లో జరిగిన 'తాళికోట' యుద్ధములో 'రామరాజు' మరణించెను.

ఈయన సోదరులు తిరుమలరాయలు, వేంకటాద్రి, విజయ నగరమునకేగి విశేష ధనసంచయముల స్వర్ణరాసుల గైకొని అనంతపురము జిల్లాలోని పెనుగొండకు బారిపోయిరి. తరువాత మరికొంతకాలమునకు ఈ వంశీకులు 'చంద్రగిరి' రాజధానిగా జేసికొని పాలించసాగిరి.

రామరాజభూషణుడు 'వసుచరిత్ర' అను కావ్యమును రచించెను. పైన జెప్పిన రామరాజు సభలో నున్నందున ఈయనకీ పేరు వచ్చినదని, అసలు పేరు 'భట్టుమూర్తి' యని ఈయన కృతు లింకను హరిశ్చంద్ర నలోపాఖ్యానము, నరస భూపాలీయము గలవని పండితులు వ్రాయుచున్నారు. వసు చరిత్ర, కృష్ణరాయల అల్లుడగు అళియరామరాయల తమ్ముడగు తిరుమల రాయలకు అంకిత మొసంగబడుటచేత తాళికోట యుద్ధానంతరము క్రీ.శ. 1570 ప్రాంతమున రచింపబడినట్లు తోచుచున్నది. కనుక ఈ ముగ్వురు కవులు కృష్ణరాయల ఆస్థానమున లేరని నాయభిప్రాయము. రాయలు క్రీ.శ. 1509 లో రాజ్యపాలనకు వచ్చి, తర్వాత దండయాత్రలకు బయలు దేరెను. ఈ కవులు కృష్ణరాయలనెచట కలిసికొన్న ఆధారములు కూడ లభ్యము కాలేదు. ప్రపంచములోని భాషలలో మాధుర్యమైన, శ్రేష్టమైన భాషలలో ఆంధ్రభాష ఒకటి అని విద్వాంసులు వ్రాయుచున్నారు. ("It is the proud privilege of the Telugus, Andhras as they are now called, to possess one of the sweetest and finest languages in the world, the Telugu.") రాయలు దీనిని గుర్తించి క్రీ. శ. 1520 నాటి కిట్లు వ్రాసెను. ఈ క్రింది పద్యము 'ఆముక్తమాల్యద' లోనున్నది.

Acc no. 10043



ఆ. వె॥ తెలుఁగదేలయన్న దేశంబు తెలుఁగేను
తెలుఁగురేఁడ నేను, తెలుఁగొకండ
ఎల్లవారు వినఁగ ఎరుఁగవే బాసాటి
దేశభాషలందు తెలుఁగులెస్స.

ల్యాటిన్ భాషకు అగస్టసు పాలనవలె, తెలుగుభాషకు ఈయన పాలనను బోల్చవచ్చునని విద్వాంసుల అభిప్రాయము. ("The Augustan age of Telugu literature was the age of Krishna Deva Raya.") కనుక ఐదుగురు ఆంధ్రకవులు, అష్టదిగ్గజములలోనివారని నాఊహ.

ఇక సంస్కృత,కర్ణాటకవులు కొందరీయన ఆస్థానమున గలరు. లొల్ల లక్ష్మీధరశాస్త్రి గుంటూరు మండలములోని 'కొల్లూరు' వాసి. క్రీ. శ. 1520 లో జెక్కించిన కొండవీటి శాసనము, క్రీ. శ. 1521 లో జెక్కించిన 'కాజ' శాసనము ఈయన తయారుచేసినవే. 'సరస్వతీ విలాసము' ఈయన రచించినదే యని విద్వాంసులు వ్రాసినారు. 'డిండిమ' కుటుంబముకు జెందిన 'సభాపతి' సంస్కృతకవి, ఈయన ఆస్థానకవియే. అనేక సంస్కృతశాసనముల జెక్కించెను. పై కుటుంబమునకు జెందిన రాజనాథకవి 'సాళువాభ్యుదయము, అచ్యుత రాయాభ్యుదయమను గ్రంథముల రచించి రాయల ఆస్థానమున వర్ధిల్లెను.

కన్నడకవి-కన్నడభారతకర్త, తిమ్మనకవి ఈయన ఆస్థానములోనుండెను. ద్వైతవిద్వాంసుడు, వేదాంతియైన 'వ్యాసరాయ'అను పండితుడుకూడ ఈయన ఆస్థానమునవర్ధిల్లెను.

రాయలు స్వయముగా ఆముక్తమాల్యదను తెలుగులోను, కొన్ని గ్రంథములను సంస్కృతములోను రచించెను

# Note

1. ధూర్జటి — ఈయన 'కృష్ణరాయల సభలోని వాడని కుమార ధూర్జటి రచిత 'కృష్ణరాయ విజయము' తెలుపుచున్నది.

చ॥ స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటిపల్కుల కెట్లు గల్గెనో
యతులిత మాధురీమహిమ నాకును మీ పెదతాత చాలప
న్నుతిగనెఁ గృష్ణరాయల మనోజ్ఞసభన్ వినుమీవునట్లు మ
త్కృత బహుమాన వైఖరులఁ గీర్తివహింపుము ధాత్రిలోపలన్॥

2. తెనాలి రామకృష్ణుడు:— కృష్ణదేవరాయలు క్రీ. శ. 1530 లో మరణించెను. ఈయన అనంతరము అచ్యుత దేవరాయలు, (1530–41) పిమ్మట సదాశివరాయలు (1542–52) పాలనకువచ్చిరి. 'సదాశివరాయల' కాలములో గురవ రాజు పుత్రుడు పెదసంగరాజు జాగీర్దారు ఈయన జాగీరు లోని ఒక గ్రామము 'విరూరు లేక విదూరు'. ఈయనమంత్రి 'వేదాద్రిశౌరి'కి రామకృష్ణుడు 'ఫాండురంగమాహాత్మ్యమును' కృతియొసంగెను. ఈయనయే కవికి తెనాలిఅగ్రహార మొసంగెను. ఈయన కాలము క్రీ. శ. 1560–1570 ప్రాంతమని తేలినది, కాన ఈకవిరాయల కాలములోనివారు కాజాలరు. వేంకటపతి రాయల కాలము వాడని (1614) కందుకూరి వీరేశలింగముగారు వ్రాసిరి. వేదాద్రిని గూర్చిన పద్య మిట్లున్నది.

గీ॥ గుఱుతుగలరాజు మంగయ గురవరాజు
పుత్రుఁబెదసంగ భూపాలు శత్రుజైత్రు
భానుసమతేజు విద్యావిధాన భోజుఁ
గొలిచి వేదాద్రి నిత్యలక్ష్ములఁ దనర్చు.

3. రామరాజ భూషణుడు, భట్టుమూర్తి:- వీరిరువురు ఒకరేనని కొందరు, భిన్నులని కొందరు వ్రాసిరి. వసుచరిత్ర, హరిశ్చంద్రనలోపాఖ్యానము, నరసభూపాలీయము అను వానిని ఒకరేవ్రాసిరని, పైయిద్దరు వ్రాసిరని వాదనలు గలవు. 'అళియ రామరాయలు లేక రామరాజు' కృష్ణ రాయల అల్లుడు 1552-1565 వరకు రాజ్యపాలన చేసెను. ఈయన యుద్ధములో జనిపోవుటచేత తమ్ముడు తిరుమల రాయలు రాజ్యపాలన చేసెను. ఈకవులు అన్నదమ్ముల బిడ్డలగు సోదర కవులని శ్రీగొర్రెపాటి వేంకటసుబ్బయ్యా మున్నగు పండితులు వ్రాసిరి. ఏమైనను పైగ్రంథములు 'తాళికోట యుద్ధానంతరము, క్రీ. శ. 1570-80 మధ్యకాలములో రచింపబడుట నిక్కువము. కాన ఈకవులు కృష్ణరాయల కాలములోనివారు కారు. ఇందు వసుచరిత్ర తిరుమల రాయుల కంకిత మీయబడినది. నరసభూపాలీయ కృతిపతి నరసరాజు తల్లి లక్కాంబ తిరుమలరాయల చెల్లెలు. పైకవులు భట్రాజులు.

4. పింగళి సూరన్న:— పింగలి గ్రామము నుండి వెళ్ళి కర్నూలుజిల్లాలోని నంద్యాల, ఆకువీడు సంస్థానాధీశుల నాశ్రయించెను. కళాపూర్ణోదయమును నంద్యాల కృష్ణరాజు కంకితమిచ్చెను. విజయనగరరాజుల కీయన సామంతుడు. క్రీ.శ. 1570 ప్రాంతపువాడు. 5 శంకరకవి. ఈయన అష్టదిగ్గజముల లోనివాడని 'కొండవీటి దండకవిలె తెల్పును. ఈయన ఎవరో సరిగా తెలియదు. హరిశ్చంద్రోపాఖ్యాన కర్తయా!

## ముగింపు

ఆంధ్రదేశ చరిత్రలో శ్రీకృష్ణదేవరాయల చరిత్ర చాల ప్రధానమైనది. ఈయన సాహితీసమరాంగణ సార్వభౌముడు. నవీనయుగమున ముఖ్యమైనవి 1 పరిశోధన **(Research)** 2 విమర్శన. **(criticism)** ఈరెండు లేకుండ ఏచరిత్రను వ్రాసిన, బూడిదలో బోసిన పన్నీరగును.

ప్రస్తుత మీచరిత్రలో పరిశోధనలవలన 'ఆరంట్లకోట' యుద్ధ విషయములు బయల్పడినవి. రెండవది రాయల ఆస్థానములోని అష్టదిగ్గజముల విషయము. అష్టదిగ్గజము లెవరో తెలియకుండనే తెలుగు వాచకములలో 8 మంది కవుల పేర్లు వ్రాయుచున్నారు; దీనికి విమర్శనాశక్తికూడ అవసరము. కృష్ణరాయల పుత్రిక మోహనాంగి లేక తిరుమలాంబ తన మారీచీ పరిణయములో నిట్లు వ్రాసెను.

సీ॥ మను చరిత్రము కృతిగ నొసంగి పెద్దన
దగు నాంధ్రకవితా పితామహుండు
నర్థిమై బారిజాతాప హరణము కృ
. తిగ నొసంగిన నందితిమ్మనకవి
మాటలనతులిత మాధురీ మహిమంబు
తోడ బలుకుచుండు ధూర్జటికవి
రసముప్పతిలుచుండు రచననే సుధ వెద
జల్లు మాదయగారి మల్లనకవి

మున్నుగల యష్ట దిగ్గజంబులను కవుల
మంత్రి సత్తముడైన తిమ్మరుసుగూడి
భువన విజయనామక సభాభవనమందు
నోలగంబుండు కృష్ణ భూపాలకుండు.

రాయలకు సమకాలీనమైన ఈ గ్రంథమును బట్టిపై నల్గురు అష్ట దిగ్గజంబులలోనివారని తెలియుచున్నది. ఐదవ వాడు అయ్యల రాజురామభద్రుడు, మిగత వారెవరో! గ్రంథ ములు, శాసనములు పరిశోధించి, దీనిని తేల్చుటమే పరిశోధకుని అంతిమ లక్ష్యము. విద్యార్థులుకూడ తప్పులతో గూడిన వాచక పుస్తకముల జదివిన, వారి చారిత్రక దృష్టి కోణము క్షీణించి పోవును; దీనిని ప్రభుత్వము సత్వరము గుర్తించును గాత!

---

Bibliography:


1. మెకంజీ కైఫీయతులు 57 సం. (నేడివి కొన్ని హైద్రాబాదులో సాహిత్య అకాడమీ లో గూడ ఉన్నవి.)

2. కె. వి. లక్ష్మణరావు — హిందూ మహాయుగము
   — మహమ్మదీయ మహాయుగము
   — హైందవ చక్రవర్తులు

3. కుమారధూర్జటి — కృష్ణరాయ విజయము

4. విశ్వనాధరాయుని స్థానాపతి — రాయవాచకము

5. Sewell — Forgotten empire.

6. అలసాని పెద్దన — మనుచరిత్ర

7. వే. ప్రభాకరశాస్త్రి — చాటుపద్య మణిమంజరి

8. Govt. Publications — South Indian inscriptions.

9. C. S. Sreenivasachary — Vijaya Nagara empire.

10. V. A. Smith — Ox ford history of India. Etc.

# బిలముకొండ

రాయలు జయించిన గిరిదుర్గములలో నిది యొకటి. ఉదయగిరి, కొండవీడు, బిలముకొండలకు ప్రత్యేక చరిత్రగలదు. ప్రస్తుతము బిలముకొండనుగూర్చి క్లుప్తముగా జెప్పెదను.

, ఈ కొండ ఎత్తు దాదాపు రెండు ఫర్లాంగులున్నది. మధ్యలో 54 మెట్లున్నవి. మిగత ప్రదేశము గరుకుగా, నడచుటకు జాల కష్టముగా నున్నది. కొండక్రింద పూర్వ కాలములో బిలంకొండ అనే గ్రామ ముండెను; కాని ఈనాడు అనేక దండయాత్రలవలన అచటి గ్రామము శిథిలమై పోయి నది. దక్షిణవైపున అదేపేరుతో నూత్నమైన గ్రామము నిర్మాణమైనది. కొండమీద ఒక బిలముండుటచేత, దానిని బట్టి దీనికి 'బిలముకొండ' అని పేరు వచ్చినది. ఈ బిలము లేక దొనలోని సలిలము, చల్లగా, రుచ్యముగా నున్నది. కొండక్రింద 1. మశీదు 2. వీరభద్రాలయము 3. ఆంజనేయ స్వామి ఆలయము 4. రామాలయము 5. నాగేశ్వరాలయము గలవు. ఇవియన్ని పూర్వకాలపు గ్రామములోనివి.

కొండ ఎక్కుటతోడనే ప్రవేశద్వారము, విశ్రమించు టకు అరుగులు గాన్పించును. కొంచెము దూరములో 'అర్చ కునియిల్లు' మల్లేశ్వరస్వామి (శివలింగము), ఆంజనేయస్వామి, రాజేశ్వరీ ఆలయములు గాన్పించును. నాల్గువైపుల శత్రువులు రాకుండుటకు కోటబురుజులు, గోడలు కాన్పించుచున్నవి. ఏనుగుల రాకపోకలకు ద్వారము కలదు. సున్నమువేయుటకు గానుగకూడ, ప్రాచీన కాలనిర్మాణము కాన్పించినది. మూడు

కో నేర్లున్నవి. వక్కలకొట్టు, నేతితొట్టి చూడదగియున్నవి. ఒక యోగి తపసుచేసినగుహ 8 స్తంభములు గల్గి ఉన్నది. యోగి పరుండుటకు అరుగు, స్నానముచేయుటకు బావి, నేటికి గలవు. ఈ బావికి 30 మెట్లున్నవి. అందందు రోళ్ళున్నవి. కొండముచ్చులు విశేషముగా గాన్పించినవి. ఒంటి స్తంభపు మేడ ఒకటి శిథిలావస్థలోనున్నది. వేరుగా ౬0 స్తంభాల, 55 స్తంభాల, ౭0 స్తంభాల మేడలు కాన్పించినవి. బెల్లంకొండ స్వామి అని పేర్గాంచిన సీతారామస్వామి పరమపదించినారు; ఆయన ఛాయాపటము ఆలయములో నున్నది.

ఆంధ్రభోజుడు మద్రాసు, మైసూరు, ఆంధ్ర, తెలంగాణా, ఒరిస్సారాష్ట్రములలోని భాగములు జయించిన మహాప్రభువు. కాకతీయులకంటె ఘనతగాంచిన నరపతి. పూర్వ దిగ్విజయ యాత్రలుచేయునపుడుకృష్ణరాయలు, ఈబెల్లంకొండకువచ్చిగోల్కొండ ప్రభువగు 'ఖులీకుతుబ్ షా'తో యుద్ధముచేసి, ఈ కొండను స్వాధీనపరచుకొనెను. కాకతీయరాజులకు, రెడ్డి ప్రభువులకు, విజయనగర రాజులకు, కంభంమెట్టు ప్రభువగు సీతాపతిరాజుకు, గోల్కొండ నవాబులకు ఈ 'బిలము కొండ'తో సంబంధము గలదు. మెకంజీ వ్రాసిన కైఫీయతులలో, కృష్ణాజిల్లా మాన్యుయల్, మున్నగు గ్రంథములలో నీకొండ వృత్తాంతము గలదు. రాయల చరిత్రలోని కొన్ని ముఖ్యఘట్టముల వ్రాయుటకు నేనీ ప్రాంతమంతయు బర్యటించినాను. కొండమీద రాజులు వసించిన ప్రదేశములన్ని గబ్బిలములకు నిలయములై యున్నవి. ఇచటి శిథిలమైన గుడులు, స్తంభములు, మేడలు, బురుజులు, గోడలు, కోటలు, వేశ్యా

గృహములు, బావులు, కోనేరులు చూచినపుడు చింతగల్గినది. హంపీ విజయనగరము, కొండవీడు, ఉదయగిరి దుర్గముల బోలిన ఈ బిలముకొండను గూర్చిన చరిత్రను ప్రభుత్వము వారు గోల్కొండ చరిత్రవలె వ్రాయించి, ఇచటగల ప్రదేశము లవద్ద ఫలకముల నుంచి, దేవాలయముల బాగుచేయించి, చారిత్రిక తీర్థయాత్రాస్థలముగా జేయుదురని నమ్ము చున్నాను. ఇచటి దేవాలయములకు మాన్యములున్నను, ఆదాయమున్నను ఈ కార్య మేల చేయరో తెలియదు.

ఇచ్చట గుంటూరు జిల్లా పరిషత్తువారి ఉన్నత పాఠ శాల గలదు. నన్ను చూచిన తర్వాత ఇచటి ప్రధానోపా ధ్యాయులు తురగా రామకవి వంశీకులు, శ్రీ తురగా సేతు మాధవరావుగారు ( Double M. A. ) బిలంకొండను జూచుట కేర్పాటు గావించిరి. తర్వాత ఉన్నత పాఠశాల సారస్వత సంఘ ప్రారంభోత్సవమును నాచేత జరిపించిరి. ఆ సమయమున భారతీయ సంస్కృతిని, విద్యనుగూర్చి నేను గంటసేపు ఉపన్యసించితిని. శ్రీ మాధవరావుగారు అధ్యక్షు లుగా నుండి 'బిలంకొండ' చరిత్ర ఆవశ్యకతనుగూర్చి పదే పదే నొక్కి చెప్పిరి. కృష్ణరాయల ఆధ్యాత్మిక, శారీరిక, మానసిక, సారస్వత సంస్కృతి, ఆయన రాజనీతి, విదేశీయుల స్నేహసంబంధములు, ఆయనకుగల విజ్ఞానశాస్త్ర, చారిత్రక అభిరుచి, ఆధునిక యుద్ధపరికరముల నిర్మాణము, ఈనాటి వారు నేర్వదగియున్నవని చెప్పుచున్నాను.

ఈయన కాలపు చరిత్రకారులు, 'పియస్' న్యూనిజ్, స్థానాపతి మున్నగువారు.

## " వేమనకు తగు ప్రాచుర్యం ఇవ్వడంలేదు "

### 'భారతీయ సంస్కృతి' గ్రంథావిష్కరణ సభలో

### శ్రీ గోపాలరావు విమర్శ

(ఆంధ్రజ్యోతి- మే 13, 1968)

"మన సంస్కృతి నిస్సంకోచంగా గొప్పదే, అయితే, కేవలం గొప్పలు చెప్పుకునే మనం మనలేము. మంచి ఏదయినా వుంటే, దానిని అనుసరించలేక, ఆరాధించి వదలిపెడుతున్నాము. ఈ మన స్తత్వం మారి పోవాలి. వేమనను యోగిగా చేశాము. ఆయన సంస్కరణ వాదాన్ని విస్మరిస్తున్నాము. ఇది తగునా? ఒక గొప్ప సంస్కర్తగా మనం వేమనకు ఇవ్వవలసిన ప్రాచ్యురాన్ని ఇవ్వలేకపోతున్నాము." అని నిన్న సాయంత్రం ఇక్కడి హనుమాన్ పేటలోని లోకల్ లైబ్రరి అథారిటీ గ్రంథాలయంలో జరిగిన సభలో సుప్రసిద్ధ కళావేత్త శ్రీ ఆమంచర్ల గోపాలరావు విమర్శించారు.

మోపర్రు ఇతిహాస పరిశోధకశాల 35వ పుస్తకంగా "చారిత్రక శిరోమణి" శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ వెలువరించిన "భారతీయసంస్కృతి" గ్రంథాన్ని శ్రీ ఆమంచర్ల గోపాలరావు ఆవిష్కరిస్తూ, చారిత్రక గ్రంథాలను వెలువరించడానికి పూనుకొనవలెనని వివిధ ప్రచురణకర్తలకు విజ్ఞప్తి చేశారు. శ్రీ లక్ష్మీనారాయణ పరిశోధక ప్రాగల్భ్యాన్ని ఆయన ప్రశంసిస్తూ, ప్రాచీన సంస్కృతిని బాగా ఆకళించుకొనిన రచయిత నూతన దృక్పథంతో మరిన్ని గ్రంథాలను వెలువరించవలెనని ఆకాంక్షించారు.

సాహితీ సమాఖ్య అధ్వర్యాన జరిగిన ఈ సభకు వి. సి. సి. స్టోర్సు పర్సన్ ఇన్‌చార్జి శ్రీ ఆకెళ్ల కామేశ్వరరావు అధ్యక్షత వహిస్తూ, సంస్కృతిని నిర్వచించడం కష్టం అని, చారిత్రక పరిశోధకులకే సంస్కృతినిగురించి వ్రాయడం సులభసాధ్య మవుతుందని, మన సంస్కృతిలోని మంచిని ఆకళించుకొని, గుర్తించి, దానిని విస్తృత పరచవలసిన బాధ్యత యువకులకు, పరిశోధకులకు కలదని అభిభాషించారు. శ్రీ లక్ష్మీనారాయణ పరిశీల

నాత్మకమయిన పరిశోధక గ్రంథాలను విశ్వ విద్యాలయాలవారు పాఠ్య పుస్తకాలుగా నిర్ణయించ తగునని ఆయన సూచించారు.

లైబ్రేరియన్ శ్రీ కె. విఠల్ శాస్త్రి ప్రార్థనతో ప్రారంభమయిన ఈ సభలో తొలుత, గ్రంథకర్త షష్ట్యబ్ది పూర్తి సందర్భంగా ఆహ్వాన సంఘం తరఫున శ్రీ అడుసుమిల్లి పూర్ణచంద్రరావు నూతన వస్త్రాలతో రచయితను సన్మానించారు.

సభలో శ్రీ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు వివిధజాతులు, వర్గాల సాంస్కృతిక విస్తరణను ప్రస్తావించి, సంకుచిత స్వభావాన్ని విడనాడి, సంస్కృతిని సంస్కరించుకొని, సత్యాన్ని స్వీకరించి, ఆచరించ వలె నన్నారు.

శ్రీ వి. రామయ్య ఉపన్యసిస్తూ, వివిధ సాంస్కృతిక ధోరణులను వివరించి, మన సాంస్కృతిక సరిహద్దులను అధిగమించవలసిన ఆవశ్యకత కలదన్నారు. సంస్కృతినిగురించి సమగ్రమైన గ్రంథం వ్రాయవలసి నదిగా ఆయన రచయితలను విజ్ఞప్తిచేశారు.

సన్మానితులు శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ కృతజ్ఞతలు తెలియ చేస్తూ, మన విద్యావిధానంలో మార్పురావలెనని, యువకులు ఆత్మ స్థైర్యంతో సంస్కృతిని అవలోకనం చేయవలెనని, విశాల దృక్పథం అవసరమని అభిభాషించారు.

సభకుముందు గోపవరపుగూడెం మృతులకు స్మృత్యంజలి ఘటించారు.

# 'భారతీయ సంస్కృతి' గ్రంథావిష్కరణ

(ఆంధ్రపత్రిక - మే 16, 1 68)

సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ షష్టిపూర్తి ఉత్సవ సందర్భంలో యీ రోజు సాయంత్రం యిక్కడ హనుమాన్ పేటలోని లోకల్ లైబ్రరీ అథారిటీ కార్యాలయంలో ఆయన రచించిన 35 వ గ్రంథం 'భారతీయ సంస్కృతి' ఆవిష్కరణోత్సవం జరిగింది.

సాహితీ సమాఖ్య అధ్వర్యాన నిర్వహింపబడిన యీ షష్టి పూర్తి ఉత్సవ సభకు విజయవాడ కో ఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు నిర్వహకాధికారి శ్రీ ఆకెళ్ళ కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రఖ్యాత రచయిత కళావేత్త శ్రీ ఆమంచర్ల గోపాలరావు ఆవిష్కరణోత్సవం చేశారు. శ్రీయుతులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వి రామలింగయ్య ప్రసంగిస్తూ శ్రీ లక్ష్మీనారాయణ పరిశోధనా ప్రాభవాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంలో ఆయనకు నూతనవస్త్రాలు బహూకరింపబడ్డాయి.

శ్రీ లక్ష్మీనారాయణ తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ చారిత్రక పరిశోధకులకు భాషా విజ్ఞాన కోవిదులకు సరైన ప్రోత్సాహం లభించటానికి పాండిత్య ప్రతిభతో ప్రకాశించే ప్రభుత్వం వుండటం అవసరమన్నారు. ప్రభుత్వంనుండి తగిన సహకారం లభించక పోయినా తమ శేషజీవితాన్ని పరిశోధనాకృషికే అంకితంచేస్తాను అని ప్రకటించారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అడ్డుమిల్లి పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు. లైబ్రేరియన్ శ్రీ వెంకటశాస్త్రి వందన సమర్పణ చేశారు.

# SRISAILAM IN HISTORY AND LITERATURE

Legend and history interwoven as they are have made Srisailam famous as a pilgrim centre not only in Andhra Pradesh but also through out India. It is the hill abode of Mallikarjuna and his consort Bh.amaramba. Weeks before Maha Sivaratri which falls in February every year and endless stream of devotees wends its way to this Saivite centre. The temple is of great antiquity and stands on the top of the hill enclosed by high fort walls on Nallamalai plateau in Kurnool district overlooking a deep gorge through which the river Krishna flows.

Gautamiputra Satakarni (117–14? A.D.) the Andhra Satavahana king referred to a place "Sri Sthaanam" in one of his inscriptions. Kings of Ikshavaku dynasty who ruled over parts of Andhra made mention of Sri Parvatham in Guntur district. Their capital won a name as Vijayapuri and the noted Buddhist Acharya, Nagarjuna, resided on the hill and established a university and a laboratory. In popular parlance Sri Parvatham is known as "Nagarjunakonda." So Srisailam should not be confused with Sri Parvatham.

## CHEQUERED HISTORY

The kingdom of Srisailam as it was known in those far-off days has had a long and chequered history across the stream of centuries. It has passed through strange viccissitudes. Several kings or chieftains vied with one another to seize the kingdom and hold sway over it. The fort and other edifices on the hill top are now in ruins only to tell the sad story of that once mighty kingdom. As the doet says the cloud-capped towers and the gorgeous palaces

have dissolved like the baseless fabric of a dream. Only they left a poor wreckage to remind visitors of a magnificent past.

According to legend (Skanda Purana), Chandragupta (not the Mauryan) had a daughter named Chandravati who from girlhood developed a deep devotion for Siva and refused several offers of marriage and dedicated herself to Siva whom she worshipped with jasmine flowers. The name Mallikarjuna derives from this (malli-jasmine, arjun-white), In the end, Lord Siva acknowledged her devotion and took her as his consort Chandravati so inspired the people around her that she was given the name of Bhramaramba. Here legend and history clash. All the same, the temples of both Mallikarjuna and Bhramaramba were built during the 6th century A.D., but the actual worship of the Lord of Srisailam dated as far back as 450 A.D. With the rise and fall of kingdoms the temple had varied fortunes. But the Reddy kings of Kondavidu and the rulers of Vijayanagar (Hampi) gave munificent donations for the renovation and upkeep of the shrine.

### TRILINGA BOUNDARY

Apart from being a Saivite centre Srisailam is one of the boundaries of Trilinga, the others being Draksharamam and Kaleswaram. Scholars propounded the theory that the word Telugu has its root meaning in Trilinga. Srisailam is also known as Sirigiri and copious references in praise of it are found in books written in Sanskrit, Telugu, Tamil and Kanarese. In English, Srisailam means the hill of wealth.

According to inscription dated 1313 A D. it is known as Srikailas, the abode of Siva. The court poet of Prataparudra, Vidyanatha referred to it in his works, while the

Saivite poet, Palakuriki Somanatha (14th century) described it as Dakshana Kailas in his wellknown work "Panditaradhya Charitram." In Tevaram (devaharam) hymns it is referred to as Tirupparapuram and staunch Tamil Saivites like Appar, Sundarar and Sammandar are full of praise for the place in their hymns. Nannaya, the first Telugu poet, makes a passing reference to it in his Mahabharata, while Nannechoda in his Kumarasambhavam describes the attainments of his saint-guru Jangam Mallayya, who, it is said spent the evening of his life on the hill top. Palakuriki Somanatha describes the ordeals of the pilgrims, the songs they sing while climbing the hill and the scenic beauty of the hill sides in his work Panditaradhya Charitram. Pingali Suranna in his Prabhavathi Pradyumnam says that his younger brother offered oblations to his ancestors in memory of his father at all holy places, including Srisailam.

### WEALTH OF DRUGS

In Kasikhandam, Srinadha, the celebrated Telugu poet, goes into ecstasy over Srisailam which, he says is the repository of valuable drugs and is the sacred abode of Jyotirlinga Mallikarjuna Mahadev. Again, in Palnati Veera Charitra the same poet describes the visit of Brahma Naidu to Srisailam and seizes the occasion to refer to the sweet-scented and multi-coloured flowers that adorn the hill sides. A staunch Saivite, he made a pilgrimage to the place and wrote his Sivaratri Mahatmyam. The place was dear alike to South Indian scholars as well as to westerners, who on visiting it were struck with awe and wonder. For instance, Col. Colin Mekenzie after a trip gave a detailed and graphic description of the temple and the elaborate sculptured narratives from the Ramayana and the Mahabharata. He says: "All these figures are

accurately designed. It is remarkable that several figures are represented galloping off as in fight. Figures seem to have entirely dropped the bridle, both hands being occupied by the bow Some of them are seen advancing at full speed and drawing the bow at the same time." Another foreign visitor, Capt. Nelson, wrote that lac, honey, tamarind, gum and shikaya were available in plenty. He enumerated nearly 106 drugs found in the forest. They include the life-giving drug "Sanjivi Karani" and a drug useful for practising alchemy

SANKARA AND SIVAJI

It is worth recalling here two interesting anecdotes which are narrated in detail in the book. They relate to Adi Sankara and Sivaji The former made a fairly long sojourn at Srisailam and performed "tapas." Once, as Sankara was in deep meditation the leader of Kapalika sect, which believed in human sacrifice, expressed a desire to cut off the Acharya's head, to propitiate his deity. Sankara waived his objection, but then he said he did not know how his disciples would react. Saying that he could ward off opposition the Kapalika raised his sword. The blow was about to descend on the Acharya's neck but just then Sankara's disciple and bodyguard Padmapada scented danger and came on the scene chanting 'Nrisimha Mantra.' Nrisimhaswamy immediately revealed himself and tore the Kapalika to pieces and saved Sankara's life.

The other incident refers to Sivaji's attempt to end his life in the presence of Mallikarjuna Overcome by deep spiritual emotion the Maratha ruler drew his sword to kill himself but Goddess Bhavani appeared in a vision warning him not to do so and reminded him of his mission in life — maintenance of Hindu Dharma. Another version is that

Raghunath Hanumanthe, his chief minister. just in the nick of time persuaded him to give up his attempt as, he said, he had still to play the role of champion of Hindu religion and dharma.

READABLE NARRATIVE

The author has culled tit-bits of information from various sources and succeeded in weaving it into a readable historical narrative. It contains a mine of information about the noted pilgrim centre and its picturesque environment. Till a few years ago the place was almost inaccessible what with wild animals and difficulties of ascent Nowadays there is a regular bus service to Srisailam which is a boon to the Saivites and other visitors who have faith in Mallikarjuna and Bhramaramba. By the way the author was felicitated for his historical research by the Andhra Pradesh Government a couple of years ago with a purse and two shawls.

D. S. M.

The Indian Express-
Sunday Standard D. 1—9—'68
(Review on the author's book,
'Charitraka Srisailam' in Telugu.)

# PROCEEDINGS OF THE DIRECTOR OF PUBLIC INSTRUCTION, A. P. HYDERABAD - 22

L. Dis. No. 700 V2/68 Dated 23-5-1968

Sub :- Books and Publications–The Book entitled "Bharateeya Sanskruti" by Sri Kodali Lakshminarayana Commendation – Orders issued.

Read: 1. Director's proceedings 700 V2/68 dated 31—5—1968

2. Letter dated 6-5-1968 from Sri Kodali Lakshminarayana addressed to the D. P. I., A. P., Hyderabad.

The following book is commended for use in all College and School libraries in the State.

| Sl. No. | Publication | Medium of Instruction | Price per copy |
|---|---|---|---|
| 1. | Bharateeya Samskruti in Telugu by Sri Kodali Lakshminarayana | Telugu | Rs. 2/- |

Copies can be had from Sri Kodali Lakshminarayana proprietor, Ithihasa Parisodhaka Mala, Moparru, Tenali Taluq, Guntur District.

The under mentioned officers are requested to communicate the same to all the schools in their respective Jurisdiction.

K. LAKSHMANA SASTRY,
For Director of Public Instruction

(Forwarded by order)

(Sd) A. RAMARAO,
*Superintendent*.

V.R. NARLA LIBRARY D.P.R.I. Acc. No.

To

All Principals in the State

All the District Educational officers in the Andhra Pradesh State.

All Secretaries of Zilla Parishads in Andhra Pradesh State.

Copy forwarded to Sri Kodali Lakshminarayana. Proprietor Itihasa Parisodhaka Mala, MOPARRU, Tenali Taluk, Guntur District, A. P.

Copy to stock file. (True copy)

---

L. Dis. E4-7442/68 d/ 11—6—68

Zilla Parishad Office
Guntur

Copy communicated to all the Headmasters of Zilla Parishad Schools in the District. They are requested to purchase the book under reference from the author from library fee fund.

(Sd) N. V. NARASIMHAM,
*For Secretary*

(t. c. b. o.)

(Sd) A. KRISHNARAO,
*Superintendent.*

To

All the Headmasters of Z.P. Secondary, Higher Secondary, Multipurpose and High Schools in the district.

Copy to Sri Kodali Lakshminarayana, Moparru, Tenali Taluk. (True copy)

ACI

AOUA102B118

☞ 1930 నుండి గ్రంథకర్త రచించిన 23 గ్రంథములు లభ్యము కావు. ప్రస్తుత మీ గ్రంథములు మాత్రము లభ్యమగును.

| | |
|---|---|
| 1. అల్లూరి సీతారామరాజు చరిత్ర | రు. 2-00 |
| 2. ఆంధ్రుల చరిత్ర | రు. 3-00 |
| 3. ఆంధ్రదేశ గ్రంథాలయ చరిత్ర<br>పంచాయతీరాజ్ డిపార్టుమెంటు వారు మెమోరాండం నెం. 2110/ పి.ఆర్. [illegible]-1 ది 13-7-1966 న, పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు, పైనానిని గొనునట్లు ఆర్డరొసంగిరి. | రు. 2.00 |
| 4 చారిత్రక శ్రీశైలము | రు. 5-00 |
| 5. రిపబ్లికు దినము. | రు. 1.00 |
| 6. Gandhi in the eyes of the World. | Rs. 2-00 |
| 7. The Secrets of Kashmir, Goa and Tibet. | Rs. 1-00 |
| 8. Guntur District Manual.<br>పై ఎనిమిదికి Commendation order ఆంధ్రప్రదేశ్ D.P. I గారు ఒసంగిరి. (R. C. No. 700 V2/68 Dated 3—2—1968) | Rs. 1-25 |
| 9. భారతీయ సంస్కృతి (డి.పి ఐ. గారి ఆర్డరులోనున్నది.) | రు. 2-00 |
| 10. కృష్ణరాయల చరిత్రలోని క్రొత్త విశేషాలు | రు. 1-00 |
| 11. Mr. Kasu Brahmananda Reddy | 1-00 |
| 12. చారిత్రక శిరోమణి ఉపన్యాసములు | 1-00 |
| 13. రాజా వాసిరెడ్డి వేంకటాద్రి నాయుని చరిత్ర<br>(పొన్నూరు దేవస్థానమున కొనంగబడినది) | |

## త్వరలో రానున్నవి

1. Date of Kalidasa
2. నన్నె చోడచరిత్ర
3. Peaceful co-existence
4. వ్యాసావళి 3 వ భాగము
5. A new thesis on education

---

*For Copies :*

Proprietor : Ithihasa Parisodhaka Mala,
MOPARRU
Tenali Tq, (A. P.)

V. R. NARLA MEMORIAL LIBRARY
BC

## మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA102B118 |
| పుస్తకం పేరు | శ్రీకృష్ణదేవరాయల చరిత్రలోక్రొత్త విశేషాలు |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 43 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | C.I, B.C.I |
| లేని పేజీలు | no |
| తయారు చేసినది | M. Raji |
| పేజీలు విడదీసినది | M. Raji |
| స్కాన్ చేసినది | Lavanya |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |